క్లుప్తంగా

రమణయ్య పార్థివదేహానికి నివాళి



జయవరంలో మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఆదిమూలపు సురేష్

టంగుటూరు: మండలంలోని జయవరం గ్రామ మాజీ వార్డు మెంబర్ కల్లగుంట రమణయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి, పీఏసీ సభ్యుడు, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శనివారం ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు మల్లవరపు కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలి

టంగుటూరు: వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉరుములు, మెరుపులతో వర్షం కురిసే సమయంలో చెట్లు, సెల్ టవర్లు, విద్యుత్ స్తంభాలు, పంట పొలాల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని, సురక్షితమైన భవనాల్లో ఉండాలని సూచించారు.

కిషోరి వికాసంపై అవగాహన



పెదపవనిలో అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ నీలాంబరి

లింగసముద్రం: మండలంలోని పెదపవని గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం కిషోరి వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెదపవని సెక్టార్ సూపర్‌వైజర్ బీ నీలాంబరి మాట్లాడుతూ బాల్య వివాహాల వలన కలిగే దుష్పరిణామాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని ఆరోగ్యం పరంగా కూడా మంచిది కాదన్నారు. రుతుక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాలికలలో యుక్తవయస్సులో వచ్చే మార్పులు తీసుకోవాల్సిన ఆహారం గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పీవీ రావు ఆశయాలు కొనసాగిస్తాం

కందుకూరు: మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత పీవీ రావు 76వ జయంతి వేడుకలను కందుకూరు డివిజన్ మాల ఉద్యోగులు, మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పీవీ రావు జన్మదిన కేక్ కట్ చేసి ఆయనకు నివాళి అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ పీవీ రావు తన ప్రాణం కన్నా జాతి శ్రేయస్సే ప్రధానంగా పనిచేశారని, ఎస్సీల ఉమ్మడి రిజర్వేషన్‌ల కోసం రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేశారన్నారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని జాతి కోసం ప్రాణాలర్పించిన మహానాయుడని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు, భవిష్యత్ పోరాటాల్లో ముందుకు సాగేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. కర్యాక్రమంలో కట్టా రమేష్, చెక్కా సింగయ్య, డిసిహెచ్ మాలకొండయ్య, మద్దాల రామారావు, మెడబలిమి శ్రీనివాసులు, పానుగోటి ప్రభాకర్, జంగాల శ్రీమిత్, పంది కోటేశ్వర రావు, బడుగు నరశింహం, మన్నెం కిరణ్‌కుమార్, కట్టా రమేష్, నల్లపు చంద్రశేఖర్, దాసరి రమణయ్య, జె రింకు, ఎస్ లోకేంద్ర, బి చిరంజీవి, పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో విద్యార్థుల ఎంపిక

కందుకూరు: స్థానిక ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో మల్టీ నేషనల్ సంస్థ వర్చ్యూసా ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన కేపీవో అనలిస్ట్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో 11 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య శనివారం తెలిపారు. ఈసీఈ, సీఎస్ఈ, ఈఈఈ, సైబర్ సెక్యూరిటీ, ఏఐ శాఖలకు చెందిన 60 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా 11 మంది ఎంపికయ్యారని తెలిపారు. ప్రపంచస్థాయి కెరీర్ అవకాశాలు అందించేలా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఉద్యోగాలు సాధించిన వారికి అభినందనలు తెలిపారు. సాంకేతిక డైరెక్టర్ కే విజయశ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాల సాంకేతికత, నైపుణ్యాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. ప్రతిసారి మార్కెట్‌కు అనుగుణంగా శిక్షణను అందించడమే తమ విధానం అని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చదలవాడ రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ వి హరిబాబు, అకడమిక్ ఇన్‌చార్జి నాగుల మీరావళి, ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్‌లు నల్లూరి సుమలత, సీహెచ్ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేతలకు పట్టదు..రైతుకు గిట్టదు..

- మూడు రౌండ్లు వేలం ముగిసినా రైతులకు అందని గిట్టుబాటు ధర
- రోజు రోజుకు దిగజారుతున్న ధరలు
- కుమ్మక్కై ధరలు దిగ్గోస్తున్న వ్యాపారులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు



రైతులతో మాట్లాడుతున్న వేలం నిర్వహణ అధికారి సునీల్‌కుమార్

కొండపి:

పొగాకు రైతులు నిండా మునిగిపోయారు. గత ఏడాది ధరల మురిపెంతో అప్పు చేసి రెట్టింపు పెట్టుబడులు పెట్టిన రైతులకు కోలుకోలేని దెబ్బ తగలుతోంది. సొంత పొలం, బ్యార్నీ ఉన్న రైతులకు కాస్త పర్లేదు అనుకున్నా కౌలు రైతులకు మాత్రం అప్పుల ఊబిలో కూరుకుపోయారు. పెట్టిన పెట్టుబడులకు, వస్తున్న ధరలకు ఏమాత్రం పొంతన లేకపోవడంతో వేలం మూడు రౌండ్లు ముగిసినా కనీస గిట్టుబాటు ధరలు కూడా అందకపోవడంతో రైతులు ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది.

మూడు రౌండ్లు ముగిసినా..

స్థానిక పొగాకు వేలం కేంద్రంలో మూడు రౌండ్ పొగాకు వేలం ముగిసింది. అయితే కనిష్ట ధర రోజు రోజుకు పతనమవుతూ ఇప్పుడు రూ.210కి చేరింది. కేవలం ఒకటి రెండు బేళ్లకు మాత్రమే గరిష్ట ధర ఇచ్చి మిగిలిన బేళ్లను తక్కువకు కొనుగోలు చేస్తున్నారని, దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దిగజారుతున్న ధరలు..నిరాశలో రైతులు.

ఇప్పటివరకు జరిగిన వేలంలో పొగాకు ధరలు తీవ్రంగా నిరాశపరిచాయి. బ్రైట్ రకం బేలు అనుకున్నంత గిట్టుబాటు ధర లభించలేదని రైతులు వాపోతున్నారు. నాల్గవ రౌండ్‌లోనైనా గిట్టుబాటు ధరలు పలికేలా చూడాలని రైతులు కోరుతున్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ ఏడాది రేట్లు ఆశాజనకంగా లేవని, ఇలాంటి ధరలు పలికితే పొగాకు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందంటున్నారు. గత సంవత్సరంలో ప్రారంభం నుంచి చివరి వరకు రౌండ్ రౌండ్ కు ధరలు పెరుగుతూ పోతే ఈ ఏడాది రెండు రౌండ్‌కే ధరలు తగ్గుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దిగజారుతున్న మీడియం, లోగ్రేడ్ ధరలు

ఈ ఏడాది పండించిన పంటలో 30శాతం మీడియం, 30 శాతం లో గ్రేడ్ దిగుబడి వచ్చింది. గత సంవత్సరం మీడియం, లో గ్రేడ్ పొగాకు బ్రైట్ రకం పొగాకు అంతా మంచి ధరలు పలికాయని, ఈ ఏడాది రోజు రోజుకు ధరలు క్షీణిస్తుండటంతో అప్పులే మిగులుతున్నాయని రైతులు వాపోతున్నారు. బోర్డు ఉన్నతాధికారులు వేలానికి వచ్చిన రోజు అధిక ధరలకు కొనుగోలు చేస్తున్న వ్యాపారులు, అధికారులు వెళ్లిన తరువాత ధరలను తగ్గిస్తున్నారంటున్నారు. కొన్ని రోజులకే క్రితం బోర్డు ఈడీ స్థానిక వేలం కేంద్రాన్ని సందర్శించారు. ఆ సమయంలో వ్యాపారులు కొనుగోలు చేసిన బేళ్లను ఎక్కువ ధరకు కొనుగోలు చేశారు. బోర్డు నుంచి ఈడీ నిష్క్రమించిన తర్వాత ఎక్కువకి కొనుగోలు చేసిన బేళ్లను ఏదో ఒక వంక చెప్పి సీఆర్ చేశారన్నారు. అలా ఈడీ వచ్చిన రోజు కొనుగోలు చేసి బేళ్లలో 80 శాతం బేళ్ల సీఆర్ అయినట్లు రైతులు తెలిపారు.

రైతులను మభ్యపెడుతున్న బోర్డు అధికారులు.

ఈ ఏడాది ధరలు చూసి రైతులు వేలాన్ని అడ్డుకోకుండా ఉండేలా బోర్డు అధికారులు మభ్యపెడుతున్నారు. వేలానికి ముందుగా రైతులతో సమావేశం ఏర్పాటుచ ఏసి కల్లబొల్లి మాటలు చెప్పి వేలానికి కొనసాగిస్తున్నారని మధ్య, చిన్న స్థాయి రైతులు వాపోతున్నారు. వేలంలో ఎవరైతే అడ్డుకుంటారో ఆ గ్రామం నాయకులకు మంచి ధరలు వేసి పక్కన ఉన్న సామాన్య రైతు బేళ్లకు ధరలు తగ్గిస్తున్నారంటున్నారు.

నిర్లక్ష్యంతో.. నిరుపయోగంగా..!



కంపకర్ర చెట్ల మధ్య ఉన్న సంప్, మోటార్ రూం



కంపకర్ర చెట్లమధ్య నిరుపయోగంగా ఉన్న సంప్

సీఎస్‌పురం(పామూరు):

- నిరుపయోగంగా తాగునీటి పథకం
- తాగునీటికి ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు తాగునీటి ఇక్కట్లు తప్పడం లేదు. వేసవిలో నీటి ఎద్దడి గురించి ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో గ్రామాల్లో దాహం కేకలు మిన్నంటున్నాయి. గ్రామస్తులు దాహార్తిని తీర్చేందుకు రూ.లక్షలు ఖర్చుచేసి నిర్మించిన తాగునీటి పథకం అధికారుల నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారింది. దీంతో గ్రామస్తులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో ప్రజల తాగునీటి సమస్య తీర్చేందుకు రూ. 28 లక్షల ఎన్ఆర్‌డీడబ్ల్యూపీ నిధులతో బోర్‌వేయడంతో పాటు ఓవర్‌హెడ్‌ట్యాంకు నిర్మించారు. ట్యాంకు సమీపంలో నీరు నిల్వ చేసేందుకు సంప్ కూడా ఏర్పాటు చేశారు. పథకం ఏర్పాటుచేసిన తరువాత కొంత కాలంపాటు గ్రామస్తులకు నీటిని సరఫరా చేశారు. ఆపై బోరులో నీరు లేవనే కారణం, కొన్నిసార్లు మరమ్మతులు చూపుతూ ఈ పథకం గురించి పట్టించుకోవడం మానేశారు. దీంతో ప్రస్తుతం ఓవర్‌హెడ్‌ట్యాంకు, సంపు నిరుపయోగంగా మారాయి. పంపుచుట్టూ పిచ్చిచెట్లు, కంపచెట్లు ఏపుగా పెరిగిపోయాయి. దీనిపై గ్రామస్తులు పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. వేసవి దృష్ట్యా అధికారులు తక్షణం స్పందించి కొత్త బోర్ వేయడం కానీ, మరమ్మతులు చేయించి గానీ ఓవర్‌హెడ్‌ట్యాంకు పథకాన్ని వినియోగంలోకి తీసుకువచ్చి తమ నీటి కష్టాలు తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.



నిరుపయోగంగా ఉన్న ఓవర్‌హెడ్‌ట్యాంకు

ఘనంగా దద్దాల జన్మదిన వేడుకలు



జన్మదిన కేక్‌ను కట్ చేస్తున్న దద్దాల నారాయణ యాదవ్, పక్కన పార్టీ నేతలు



ఆలయంలో పూజలు చేస్తున్న దద్దాల నారాయణ యాదవ్

కనిగిరిరూరల్: వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ జన్మదిన వేడుకలను శనివారం కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, అభిమానుల మధ్య దద్దాల నారాయణ యాదవ్ పుట్టిన రోజు వేడుకల భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన్ను గజమాలలతో సత్కరించారు. తొలుత సర్వమత ప్రార్థనలు చేసి పుట్టిన రోజు కేక్ కట్ చేశారు. దద్దాల నారాయణ పట్టణంలోని అన్ని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గఫార్, పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, ఎల్ తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీలు కస్తూరి రెడ్డి, చప్పిడి సుబ్బయ్య, ఓకేరెడ్డి, ఎంపీపీలు గాయం సావిత్రి, గంగసాని హుస్సేన్‌రెడ్డి, దంతులూరి ప్రకాశం, పోలు జయరామిరెడ్డి, గాయం బలరాంరెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు కటికల వెంకట రత్నం, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, సూరసాని మోహన్‌రెడ్డి,, కె.రామిరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, ఎస్‌కే చాంద్‌బాషా, ఎస్‌కే జిలానీబాషా, మాదాల సుబ్బారావు, స్వర్ణ ఏడుకొండలురెడ్డి, ఎస్‌కే రహీం, డాక్టర్ రసూల్, మితికల గురవయ్య, మితికల అరుణ్‌కుమార్, బద్దెల లక్ష్మణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. సర్పంచుల సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, కత్తి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

పామూరు: స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అధ్యక్షతన దద్దాల నారాయణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్.సెంట్రింగ్‌చాంద్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గోవిందయ్య, శ్రీరాం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: స్థానిక పార్టీ కార్యాలయంలో దద్దాల నారాయణ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. మండల కన్వీనర్ గోపవైపు బొర్రారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మాజీ ఎంపీపీ బత్తుల అంజయ్య, ఓకే రెడ్డి, భూమిరెడ్డి కొండారెడ్డి, వీరపనేని చెన్నారావు, నజీర్‌బాష, కొండ్రు నరసింహారావు, మూలే నారాయణరెడ్డి పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): వైఎస్సార్‌సీపీ టీయూసీ జిల్లా అధ్యక్షుడు మితికాల గురవయ్య, భువనగిరి వెంకటయ్య ఆధ్వర్యంలో దద్దాల నారాయణ జన్మదిన వేడుకలు నిర్వహించారు.మన్నేపల్లి వెంకటరవి, మన్నేపల్లి పెద్దన్న, డాక్టర్ షేక్.గౌస్, బత్తుల దేవరాజు, జోసఫ్, బండి పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

నేడు అంబేద్కర్ విగ్రహావిష్కరణ

గుడ్లూరు: మండల కేంద్రం గుడ్లూరులో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఆవిష్కరణ జరుగుతుందని విగ్రహ నిర్వహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి సాంఘిక, సంక్షేమ శాఖామాత్యులు డాక్టర్ బాలవీరాంజనేయ స్వామి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విజయకుమార్, ఆరోగ్యశాఖా మండలి చైర్మెన్ దగ్గుమాటి శ్రీహ హాజరు కానున్నారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విగ్రహ కమిటి సభ్యులు కోరారు.

ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి



పురుషోత్తం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

కనిగిరిరూరల్: ప్రభుత్వాల నిరంకుశ వైఖరిపై, ప్రజా సమస్యలపై నాటి ఉద్యమ నేతల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు. ఎస్టీయూ మాజీ రాష్ట్ర నేత, సీపీఐ సీనియర్ నేత దివంగత ఎనుబరి పురుషోత్తం వర్ధంతిని శనివారం నిర్వహించారు. అనంతరం స్థానిక దరిశి చెంచయ్య భవన్‌లో జీపీ రామారావు అధ్యక్షతన జరిగిన సభలో ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ఏరువారిపల్లితో పాటు పలు గ్రామాల్లోని పేదల్లో అక్షర దీపం వెలిగించి, వారిలో విద్యోన్నతికి ఎస్టీయూ, సీపీఐ నేతగా ఎనుబరి పురుషోత్తం ఎంతో శ్రమించారన్నారు. బడుగు, బలహీన వర్గాల్లో పోరాట పటిమ నింపిన గొప్ప కమ్యూనిస్టు పురుషోత్తం అని కీర్తించారు. ప్రజా సమస్యలపై ప్రతి ఒక్కరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమాల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై రవీంద్రబాబు, సయ్యద్ యాసీన్, మౌలాలి, ఎస్టీయూ మాజీ రాష్ట్ర నేత బృంగి సుబ్రహ్మణ్యం, పోతల ప్రభాకర్, డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, ఎస్‌కే గులాం, మీరావలి, ఎస్‌డీ మౌలాలి(ఆర్ట్), పుట్టా సుబ్బారావు, ఖాశింపీరా, షరీఫ్, మాచపల్లి పూర్ణ చంద్రరాజు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన పొగాకు వేలానికి తీసుకురావాలి



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న అధికారులు



కొండపిలో వేలం నిర్వహిస్తున్న అధికారులు

టంగుటూరు: పొగాకు రైతులు వేలం కేంద్రానికి నాణ్యమైన పొగాకు బేళ్లు తీసుకురావాలని ఇన్‌చార్జి వేలం నిర్వహణాధికారి రాజగోపాల్ అన్నారు. స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో శనివారం నిర్వహించిన వేలంలో గరిష్ట ధర రూ. 280 పలికింది. కమ్మవారిపాలెం, కట్టుబడిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 675 బేళ్లను తీసుకురాగా 571 బేళ్లను కొనుగోలు చేసి 104 బేళ్లను తిరస్కరించారు. కనిష్ట ధర రూ.205, సరాసరి ధర రూ.248.85 పలికింది. వేలంలో 23 కంపెనీలు పాల్గొన్నాయి.

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శనివారం నిర్వహించిన వేలంలో పొగాకు కనిష్ట ధర రూ.210 పలికిందని ఇన్‌చార్జి వేలం నిర్వహణాధికారి శివకుమార్ తెలిపారు. క్లస్టర్ పరిధిలోని జగ్గరాజుపాలెం, ఎన్ఎస్ కండ్రి, పెట్లూరు, వర్థినేనివారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు1105 బేళ్లను తీసుకురాగా 965 బేళ్లను కొనుగోలు చేసి 140 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.280, సరాసరి ధర రూ.251.27గా నమోదైంది. వేలంలో 17 కంపెనీలు పాల్గొన్నాయి.

గాలివానకు కూలిన స్తంభాలు



మర్రిపూడిలో మిరప కాయలను పరదాపట్టలతో కప్పివేసిన రైతులు

మర్రిపూడి: మండలంలో శనివారం వీచిన గాలివానకు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. రేగలగడ్డలో విద్యుత్‌ట్రాన్స్‌ఫార్మర్ కూలిపోయింది. మండలంలోని గంగపాలెం, దుగ్గిరెడ్డిపాలెం వల్లాయపాలెం, రేగలగడ్డ, కూచిపూడి తదితర గ్రామాల్లో విపరీతమైన గాలి వీచింది. వర్షంతో కూడిన గాలులు వీయడంతో రైతులు కల్లాల్లో ఆరబెట్టుకున్న మిరపకాయలు ఎక్కడ తడిచిపోతాయోనని భయాందోళనతో పొలాలకు పరుగులు తీశారు. కల్లాల్లో ఉన్న మిరపకాయలు తడిచిపోకుండా హడావుడిగా పరదా పట్టలు కప్పారు. వారం రోజుల వ్యవధిలో వర్షం గాలులకు మండలంలో 21 విద్యుత్ స్తంభాలు విరిగిపడిపోగా నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయినట్లు విద్యుత్ శాఖ ఏఈ సుబ్బారెడ్డి తెలిపారు.



రేగలగడ్డ పొలాల్లో కూలిపోయి వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ కుటుంబానికి పరామర్శ

పీసీపల్లి: తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా వాజేడు మండలం పెద్దగుట్ట వద్ద జరిపిన కూబింగ్‌లో మావోయిస్టుల దాడికి బలైన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ (తెలంగాణ) నూకతోటి పవన్ కల్యాణ్ కుటుంబసభ్యులను పలు సంఘాల నాయకులు శనివారం పరామర్శించారు. పవన్‌కల్యాణ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు తుళ్లిబిల్లి అశోక్‌బాబు, అఖిలభారత మాల సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు యర్రజాల బాలనారాయణ, అంబేడ్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదలవాడ బాల గురవయ్య, ఉమ్మడి ప్రకాశం జిల్లా మాలల జేఏసీ ప్రధాన కార్యదర్శి కొటికల, మాల జేఏసీ ఉపాధ్యక్షుడు కలవకూరి శాంతరాజు, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు దాసరి చెన్నకేశవలు తదితరులు పాల్గొన్నారు.



పవన్‌కల్యాణ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు

విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవించాలి

ఉలవపాడు: ప్రతి ఒక్కరూ తల్లులను గౌరవించాలని ఐసీడీఎస్ వీరేపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి అన్నారు. శనివారం చినపట్టపుపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు, విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవించాలని తెలిపారు. చిన్నప్పటి నుంచి తల్లులను గౌరవించి వారి చెప్పిన మాట ప్రకారం నడుచుకోవాలన్నారు. తల్లుల పాదాలను విద్యార్థుల చేత కడిగించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు, తల్లులకు జరిగే కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.



తల్లికి వందనం కార్యక్రమం నిర్వహిస్తున్న సిబ్బంది

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కందుకూరు డివిజన్
9010224456
Office mail : sakshiongads@gmail.com